ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పెద్దపల్లి

జిల్లా వార్తలు

5★

గురువారం 4 ఏప్రిల్ 2024


కంకర వేశారు.. బీటీ మరిచారు..

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

8లో..

స్టేడియంలో కోతుల బెడద

- భయాందోళనలో వాకర్స్





భానుడి భగభగలు

- జిల్లాలో పెరిగిన ఉష్ణోగ్రతలు
- ఎండవేడిమితో అల్లాడుతున్న ప్రజలు
- మధ్యాహ్నం వేళల్లో ఇళ్లకే పరిమితం
- అడుగంటిన భూగర్భజలాలు.. అల్లాడుతున్న మూగజీవాలు

మంథని, ఏప్రిల్ 3: వేసవి ప్రారంభంలోనే భానుడు భగభగ మండుతున్నాడు. దీంతో జిల్లాలో రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాలకు తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ(టీఎస్‌డీపీఎస్) ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. మంథని మండలంలో ఎక్లాస్‌పూర్‌లో 42.6, మంథనిలో 41.7, కమాన్‌పూర్‌లో 41.4, సుల్తానాబాద్ మండలంలోని సుగ్లాంపల్లిలో 40.9, రామగిరి మండలంలోని కల్వచర్లలో 40.8, రామగుండం మండలంలోని మల్యాలపల్లిలో 40.6, కాల్వశ్రీరాంపూర్‌లో 40.5, కూనారంలో 40.3, పాలకుర్తి మండలంలోని ఈసాలతక్కళ్లపల్లిలో 40.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ వారు వెల్లడించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండవేడి తీవ్రత ఎక్కువగా ఉంటుండంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. విపరీతమైన ఉక్కపోత, దాహానికి తోడు వేడితో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. చాలా మంది బయటకు రావడానికి జంకుతున్నారు. అత్యవసరమైతేనే బయటకు వచ్చి తమ పనులు చేసుకున్నారు. వేడి కారణంగా రోడ్లన్నీ మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. దినసరి కూలీలు, చిరు వ్యాపారులు, కార్మికులు, ప్రయాణికులు ఎండవేడిమితో విలవిలాడతున్నారు. ఎండల కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణాల్లో ఉన్న వారి అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. జిల్లాలోని గోదావరి, మానేరు నదుల్లో నీటి ప్రవాహం పూర్తి తగ్గిపోవడంతో పాటు పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా భూగర్భ జాలాలు క్రమంగా పడిపోతున్నాయి. ఇళ్లలోని, వ్యవసాయ పొలాల వద్ద బోర్లు నీటిని ఎత్తిపోయడం తుగ్గుముఖం పడుతున్నాయి. అడవుల్లోని వాగులు, వంకలు, నీటిజాడలు అడుగంటిపోవడంతో వన్య ప్రాణులు నీటి కోసం అల్లాడుతున్నాయి. గ్రామాల్లో పశువులు, పక్షులకు సైతం తాగునీటి కష్టాలు మొదలవుతున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే మున్ముందు ఎలా ఉంటుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు.

● వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు..

దాహం వేయకపోయినా, వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలి. ప్రయాణాలకు వెళ్లేవారు తాగునీటిని వెలంట తీసుకెళ్లాలి. ఓఆర్‌ఎస్, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు వంటి ఇంట్లో తయారుచేసిన పానీయాలను కొద్దిగా ఉప్పు కలుపుకొని తాగాలి. పుచ్చకాయ, కర్బూజా, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ వంటి అధిక నీటి పరిమాణం కలిగిన సీజనల్ పండ్లు ఎక్కువగా తినాలి. సన్నని వదులుగా, లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం మంచిది. సూర్యరశ్మికి నేరుగా బహిర్గతమయ్యే సమయంలో గొడుగు, టోపీ, టవల్, తలపాగాను ఉపయోగించాలి. ఎండ తీవ్రత ఉన్న సమయంలో వీలైనంత వరకు ఇంట్లో, బాగా గాలి, వెలుతురు ఉన్న చల్లని ప్రదేశాల్లో ఉండాలి. ఉదయం లేదా సాయంత్రం సమయాల్లోనే బయట పనులను చేసుకోవడానికి ప్రయత్నించాలి. గర్భిణులు, శిశువులు, చిన్నారులతో పాటు గుండె జబ్బులు లేదా అధిక రక్తపోటు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఒంటరిగా నివసించే వృద్ధులు లేదా అనారోగ్యంతో ఉన్న వ్యక్తులను ప్రతిరోజూ తగిన జాగ్రత్తలు పాటించాలి.



భూసేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 3: మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణ సర్వే ప్రతిపాదనల రూపకల్పనపై బుధవారం అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ లాల్ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్-మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి కోసం జిల్లాలోని మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లో అవసరమైన భూసేకరణకు సర్వేచేసి ప్రతిపాదనలను శనివారం నాటికి సిద్ధం చేయాలని సూచించారు. రోడ్లు, భవనాల శాఖ, అటవీ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ ఇంట్రా, ఉద్యానవన శాఖ అధికారులతో జాతీయ రహదారి నిర్మించడంవల్ల ఆయా శాఖల పరిధిలో కలిగే నష్టాలకు, వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలు, సేకరించాల్సిన భూమి, రైతులకు చెల్లించాల్సిన నష్ట పరిహారం తదితర అంశాలపై సంపూర్ణ నివేదిక రూపొందించాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయే 455 మంది రైతులకు నష్ట పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం 36కోట్లు మంజూరు చేసిందన్నారు. రామగిరి, ముత్తారం, మంథని తహసీల్దారులు సంబంధిత రైతుల ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి శనివారం నాటికి సమర్పించాలని, రైతులకు నష్టపరిహారం సొమ్ము వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్, ఆర్‌అండ్‌బీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి పట్టణంలో డ్రోన్లతో పెట్రోలింగ్

- ప్రారంభించిన రామగుండం సీపీ శ్రీనివాస్



డ్రోన్‌ను ప్రారంభిస్తున్న సీపీ శ్రీనివాస్

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 3: పెద్దపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆపరేషన్ గరుడ పేరుతో డ్రోన్ పెట్రోలింగ్‌ను బుధవారం రామగుండం సీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ అసాంఘిక శక్తుల నిర్మూలనకు, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, లాఅండ్‌ఆర్డర్ దృష్ట్యా పెద్దపల్లిలో ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలుపెట్టామన్నారు. రామగుండంలో బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారి పెద్దపల్లి పోలీస్ స్టేషన్ సందర్శనకు వచ్చినప్పుడు సిబ్బంది వివిధ డ్యూటీలో ఉండి కొన్ని సందర్భాల్లో ప్రత్యేక నిఘా ఉంచడం ఇబ్బంది ఉంటుందని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోతాసింగ్‌కి సహాయం పొందేవిధంగా డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే చేయాలనే ఉద్దేశ్యంతో ఆపరేషన్ గరుడ కార్యక్రమాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక పట్టణంను పూర్తిస్థాయిలో పర్యవేక్షణ తక్కువ సమయంలో డ్రోన్ ద్వారా సాధ్యమవుతుందని, ఎవరైనా గొడవలకు పాల్పడిన, చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వీడియోలు, ఫొటోల ఆధారాలతో వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంతోపాటు శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు ఆపరేషన్ గరుడ పేరిట డ్రోన్‌లతో పెట్రోలింగ్ నిర్వహించి ప్రత్యేక నిఘా ఉంటుందని భవిష్యత్తులో కమిషనరేట్ వ్యాప్తంగా అమలుచేస్తామన్నారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులకు తమ వంతు సహాయంగా లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ చెగొండ వెంకటేష్ ఆపరేషన్ గరుడ కోసం ఉపయోగించే డ్రోన్ కోసం ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చారన్నారు. వారిని సీపీ ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సీఐ కృష్ణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్‌ఐలు లక్ష్మణ్‌రావు, మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టును బదనాం చేయాలన్నదే కాంగ్రెస్ కుట్ర

- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మధూకర్

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 3: కాళేశ్వరం ప్రాజెక్టును బదనాం చేయాలన్నదే కాంగ్రెస్ కుట్ర అని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు. ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ కుంగితే ప్రాజెక్టు పనికి రాదని మాట్లాడటం అవివేకమన్నారు. ఒక్క పిల్లర్ కుంగిపోతే మనిషి వెన్నెముఖ పోయినట్లేనని, ఇక మనిషి జీవితం ఎలా పనికి రాదో అదే రీతిలో ప్రాజెక్టు పనికి రాదని అంటున్నారని ఆయన పేర్కొన్నారు. మనిషి వెన్నెముక పోతే సాంకేతిక పరిజ్ఞానంతో వెన్నెముఖను ఏర్పాటు చేసి నడిపించే రోజులు ఉన్న క్రమంలో పూర్తిగా అవగాహన లేకుండా మాట్లాడటం విడ్డూరమన్నారు. పూర్వం గ్రామాల్లో చెరువు కట్ట, తూము, మత్తడికి గండి పడితే ఇసుక సంచులు వేసి కాపాడుకున్నామని, అదే రీతిలో ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ కుంగిపోతే తాత్కాలిక మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాల్సి ఉండగా ప్రాజెక్టు పనికి రాదంటూ నీళ్లు లేకుండా చేసి రైతులను ఆగం చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో చెరువులను కాపాడామని, ఇసుక బస్తాలువేసి నీళ్లను మళ్లించామని తెలిపారు. భావితరాల భవిష్యత్ కోసం మాజీ సీఎం కేసీఆర్ ఆలోచన చేశారని ఆయన గుర్తుచేశారు. మంచి పాలన అందిస్తారని ఎంతో ఆశతో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అధికారం ఇస్తే రైతులను అరిగోస పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు ఇవ్వకుండా ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా రైతు బంధు సకాలంలో ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి రైతులను ఆగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రైతు బంధు ఇప్పటికీ పూర్తిస్థాయిలో ఇవ్వలేదని, ఎన్ని ఎకరాలకు ఇస్తారో స్పష్టత ఇవ్వడం లేదన్నారు. జిల్లాలో ఇంకా సుమారు ఎనిమిది వేల మంది రైతులకు రైతుబంధు రావాల్సి ఉందని చెప్పారు. పంటలకు సాగునీరు ఇవ్వకుండా, రైతుబంధు పైసలు వేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పాలకులు అబద్ధాలతో ముందుకు సాగుతున్నారని ఆయన విమర్శించారు. సాగునీరు ఇవ్వకుండా పంటలు ఎండబెట్టి రైతులకు నష్టం చేసిన పాలకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రఘువీర్‌సింగ్, పూదరి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈవీఎంల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ర్యాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్న జిల్లా అధికారులు

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 3: లోక్‌సభ ఎన్నికల్లో వినియోగించే ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేశామని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్‌లతో కలిసి ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో, రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ మొదటి దశలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లాలో ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించడం జరుగుతుందని, రెండవ దశలో ఈవీఎం యంత్రాలను రిటర్నింగ్ అధికారి పోలింగ్‌కేంద్రాల వారీగా కేటాయింపు చేస్తారన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 260పోలింగ్ కేంద్రాలకు ప్రస్తుతం ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మనకు అవసరం ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు కంటే 25 శాతం అదనంగా, వీవీ ప్యాట్‌లు 40 శాతం అదనంగా కేటాయించడం జరుగుతుందని, వీటిని కలిపి ర్యాండమైజేషన్ చేసామని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేశామని ఆయన పేర్కొన్నారు. మొదటి ర్యాండమైజేషన్ సంబంధించి హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు అందించారు, ఈ.వీఎంలు నియోజకవర్గ కేంద్రంలో ఉన్న స్ట్రాంగ్‌రూంకు తరలించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గరవుతున్న నేపథ్యంలో నామినేషన్ సమయంలో పాటించాల్సిన నియమ, నిబంధనలు, ఎన్నికల ప్రచార ఖర్చుల నమోదు మార్గదర్శకాలు, గరిష్ఠ ఎన్నికల ప్రచార ఖర్చు పరిమితి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గుర్తించిన స్టార్ క్యాంపెయినర్ల ప్రచార ఖర్చు నమోదు మార్గదర్శకాలను కలెక్టర్ వివరించారు. హెలిపాడ్ కోసం అనుమతులను జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంటు స్థాయిలో వినియోగించే వాహనాలకు రిటర్నింగ్ అధికారి, జిల్లాలో వినియోగించే వాహనాలకు జిల్లా ఎన్నికల అధికారి అనుమతి ఇస్తారని,స్టార్ క్యాంపెయినర్ల ప్రచార సమయంలో వారు వినియోగించే వాహనాల ఖర్చు పార్టీ పరిధిలో జమ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు బీ గంగయ్య, వీ హనుమానాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఈడీఎం కవిత పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి : ఆర్డీవో



5కే రన్‌ను ప్రారంభిస్తున్న ఆర్డీవో

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 3: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహించిన ఓటరు అవగాహన 5కే రన్‌లో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బీ గంగయ్య ఏసీపీ క్రిష్ణ, సీఐ క్రిష్ణలతో కలిసి పాల్గొని జెండా ఊపి వీకె రన్‌ను ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి 5కే రన్ నిర్వహించారు. ఆర్డీవో గంగయ్య పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మే 13న జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్క ఓటరు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఆయా శాఖల ఉద్యోగులు, యువకులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగిస్తాం

జడ్పీ చైర్మన్ పుట్ట మధు



నివాళులర్పిస్తున్న పుట్ట మధు

మంథని, ఏప్రిల్ 3: తెలంగాణ పోరాట తొలి దశ అమరవీరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని చాటిచెప్పేలా కొనసాగిస్తామని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా స్థానిక బొక్కలవాగు బ్రిడ్జి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పుట్ట మధు, బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు బుధవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గంలో గత పాలకులు మహనీయుల చరిత్రను కనుమరుగు చేసే ప్రయత్నం చేశారన్నారు. అందుకు తాము మహనీయుల చరిత్ర ప్రజలకు భావితరాలకు తెలియజేయటానికి విగ్రహాలను ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని సైతం మంథనిలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు ఏగోళపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, కలవేన శ్రీనివాస్, పర్శ బక్కయ్య, గట్టయ్యలు పాల్గొన్నారు.

ఓదెల : మండలంలోని కొలనూర్ రైల్వే గేట్ వద్ద సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య జయంతి, చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుండేటి ఐలయ్యయాదవ్, దొడ్డ శంకర్, సతురి రాజేశం, మద్దెల గట్టు యాదవ్, కసారపు శ్రీనివాస్, సామ మోహన్‌కుమార్, శివరామకృష్ణ, గడ్డం బన్నీ, ఈద కిషోర్ గంట శ్రీనివాస్, ఓదెలు, మేకల కారక మోహన్‌రెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి : మండలంలోని అబ్బాపూర్‌లో దొడ్డి కొమురయ్య జయంతి నిర్వహించారు. కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పబ్బాల శంకర్, కచ్చు రమేష్, వేణు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మాధవరావును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 3: శ్రీ శాతవాహన విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహా సమ్మేళనం బుధవారం పాఠశాల ఆవరణలో జరిగింది. 1989 నుంచి 2023 వరకు చదువుకున్న విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొన్నారు. తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులు, పాఠశాల వ్యవస్థాపకులు మాధవరావుని ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. తులం బంగారం, 50వేల నగదును గురుదక్షిణగా విద్యార్థులు మాధవరావుకు అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సమ్మేళనంలో సాంబారి రాజేష్, రాజ్యలక్ష్మి, ఈసంపల్లి రమేష్, దేవనపల్లి చక్రపాణి, నాగమణి, శ్రీనివాస్, వేణు, నగేష్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎండిన పంటపొలం పరిశీలన

ఎలిగేడు, ఏప్రిల్ 3 : మండలంలోని ముప్పిరితోట గ్రామానికి చెందిన యువరైతు కచ్చు రాయుడు వేసిన వరిపొలంను బిఆర్‌ఎస్ నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి పరిశీలించారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గుంటి శంకర్, ఐలయ్య, రైతులు పాల్గొన్నారు.

మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా

- నిలిపివేయాలని గట్టేపల్లి గ్రామస్థుల ఆందోళన - సందర్శించిన అధికారులు



అధికారులతో మాట్లాడుతున్న గ్రామస్థులు

సుల్తానాబాద్, ఏప్రిల్ 3: సుల్తానాబాద్ మండలంలోని గట్టేపల్లి మానేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తవ్వుతున్నారని, అక్రమంగా నిలువ చేయడమే కాకుండా రాత్రి వేళల్లో లారీలలో తరలిస్తున్నారని గ్రామస్థులు ఆందోళన చేశారు. అక్రమ తవ్వకాలను, తరలింపును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామస్తులు రైతులు మానేరు ఇసుక క్వారీ వద్దకు చేరుకుని ఆందోళన చేశారు. వీరికి అనుమతులు లేవని అక్రమంగా ఇసుక తవ్వడం వల్ల మానేరులో భూగర్భ జలాలు అడుగంటిపోయి గ్రామాలలో తాగునీటి సమస్య ఏర్పడుతోందని, అలాగే సాగునీటికి ఇబ్బందులు కలుగుతాయని తవ్వకాలు, తరలింపును నిలిపివేయాలని అన్నారు. గ్రామస్తులు రైతుల ఆందోళనతో సంఘటనా స్థలానికి జిల్లా మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, సీఐ సుబ్బారెడ్డి, ఎస్‌ఐ శ్రావణ్‌కుమార్ పోలీస్ సిబ్బంది చేరుకున్నారు. గ్రామస్తులు చెప్పిన అంశాలను మైనింగ్ ఏడీ నోట్ చేసుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. గ్రామస్తుల కోరిక మేరకు పనులు నిలిపివేయాలని తాము ఇసుక క్వారీ నిర్వాహకులను ఆదేశించామన్నారు. ఆందోళన చేసిన వారిలో మాజీ సర్పంచ్‌లు దన్నాయక్ దామోదర్‌రావు, రాజమౌళి, కోడి కను కయ్య, ఎంపీటీసీ శీలం శంకర్, గుర్రం శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

SHATTERING RECORDS అట్లుంటది మనతోని నేడే చూడండి




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00 | SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30 | గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25,1.10,3.45,4.10,6.20,8.55,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40,4.25,7.15,7.30,10.20,10.35
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00
సినిమాస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00
సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

వరంగల్ ... కరీంనగర్ ... ఆదిలాబాద్ ... మెదక్ ... నల్గొండ ... నిజామాబాద్ ... ఖమ్మం ... రంగారెడ్డి ... మహబూబ్‌నగర్ ... రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30 | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15 | SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00,11.45,12.45,2.00,2.45,3.45,5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50,3.45,4.05,7.00,7.20,10.15,10.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.35,10.50,1.00,4.00,4.40,7.25,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,9.20,10.15,12.25,12.45,3.50
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10,3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25,4.10,7.00,7.35,10.30,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50,6.50,7.15,10.20,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00
రాఘవేంద్ర - మల్కాజిగిరి 9.55,1.20,4.05,7.45,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.00,1.30,4.30,7.40,10.45

వరంగల్ ... కరీంనగర్ ... ఆదిలాబాద్ ... మెదక్ ... నల్గొండ ... నిజామాబాద్ ... ఖమ్మం ... రంగారెడ్డి ... మహబూబ్‌నగర్ ... రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.10am
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.15pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఎం.పి మాల్ - కాచిగూడ | సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | నెక్లెస్ సత్య - కవాడిగూడ | లక్ష్మీనరసింహా - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | రాఘవేంద్ర - మల్కాజిగిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట | పి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | మూవీటైమ్ - అమీర్‌పేట
బికాస్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
పివిఆర్ - ఎర్రమంజిల్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ - ముసారాంబాగ్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అత్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | షా షహెన్‌షా - చింతల్
ఎస్2 నోవు - మల్లాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట
బి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి

ఎస్2 - వరంగల్ | అలంకార్ 70 - సూర్యాపేట | అశ్విని ఎ/సి - తొర్రూర్ | వెంకటేశ్వర - మంచిర్యాల
తిరందాజ్ - కరీంనగర్ | శ్రీనివాస ఎ/సి - జగిత్యాల | భువనేశ్వరి ఎ/సి - విజా | రంగ 70ఎంఎం - వనపర్తి

NTR CINEMAS - 90301 61717

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
AMB ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 1.15pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.20pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎం.పి మాల్ - కాచిగూడ | సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | నెక్లెస్ సత్య - కవాడిగూడ | లక్ష్మీనరసింహా - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | రాఘవేంద్ర - మల్కాజిగిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట | పి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | మూవీటైమ్ - అమీర్‌పేట
బికాస్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
పివిఆర్ - ఎర్రమంజిల్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ - ముసారాంబాగ్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అత్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | షా షహెన్‌షా - చింతల్
ఎస్2 నోవు - మల్లాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట
బి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి

ఎస్2 - వరంగల్ | పివిఆర్ - ఆర్మూరు | ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
తిరుమల 70 - కరీంనగర్ | పివిఆర్ - మహబూబ్‌నగర్ | అలంకార్ 70ఎంఎం - సూర్యాపేట
సబరాజ్ - నిజామాబాద్ | శ్రీకృష్ణ 70 - మహబూబ్‌నగర్ | విష్ణు సినిమాస్ - కోదాడ
గీత - నిజామాబాద్ | ట్రెడ్ సినిమాస్ - మిర్యాలగూడ | మరియు మీ అభిమాన థియేటర్లలో
వేణు - నిజామాబాద్ | దర్పణ్ 70ఎంఎం - కామారెడ్డి

SBK FILMS - 9849761038/9652052424

రేపే బ్రహ్మాండమైన విడుదల
From the Director of Dorasani



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | తాళ్లూరి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50 | ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.35,8.15 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
PVR బికాస్ - హైటెక్‌సిటీ 1.55,8.05 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50 | సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm | సినిమాస్ - చందానగర్ 1.00,8.00
PVR అత్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05 | సినీటౌన్ - మియాపూర్ 5.35pm
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 5.15pm | రాఘవేంద్ర - మల్కాజిగిరి 5.35pm

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట 6.15pm | మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 6.00pm | 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm | పి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 10.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm | మంత్రామాల్ - అత్తాపూర్ 11.05pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm | సుధా - శాలిబండ 7.55pm
గలేరియా - పంజాగుట్ట 4.55pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10pm
పివిఆర్ - ముసారాంబాగ్ 7.55pm | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm

BHUVANESHWARI PICTURES

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎంఎం - దిల్‌సుఖ్ నగర్ | అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం - కాచిగూడ

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | INOX బి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినిమాస్ - బాలానగర్ | టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR అత్రియమ్ - గచ్చిబౌలి | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఎస్2 నోవు - మల్లాపూర్ | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | లక్ష్మీనరసింహా - మియాపూర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ రాధిక - కాప్రా | రాఘవేంద్ర - మల్కాజిగిరి | షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట | పి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట
PVR బికాస్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట | మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | సుధా - శాలిబండ | AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి | జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ - ముసారాంబాగ్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట

MYTHRI MOVIE DISTRIBUTORS LLP
మరియు మీ అభిమాన థియేటర్లలో

లక్షా 2 వేల నగదు పట్టివేత



శాతవాహన యూనివర్శిటీ వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసులు

కరీంనగర్ క్రైం, ఏప్రిల్3: కరీంనగర్ శివారులోని విద్యానగర్ ప్రాంతం శాతవాహన విశ్వవిద్యాలయం వద్ద పోలీసుల తనిఖీలలో లక్షా 2 వేల 400 రూపాయల నగదు పట్టుబడింది. ఎన్నికల నియామవళి అమలులో భాగంగా బుధవారం రాత్రి రెండో ఠాణా సీఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నగదు పట్టుబడింది. రేకుర్తిలోని విజయపురి కాలనీకి చెందిన కొండ మనోహర్ అనే వ్యక్తి వ్యాపారంలో భాగంగా స్థానికంగా కిరాణం షాపుల స్టాకు విక్రయానికి సంబంధించి ఆయా షాపుల యజమానుల నుంచి డబ్బులు తీసుకుని వెళ్తుండగా పోలీసులకు పట్టుబడింది. ఈ నగదుకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు చూపించనందున లక్షా 2వేల 400 రూపాయల నగదును సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి స్వాధీనం చేయనున్నట్లు సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.

చైన్ స్నాచింగ్ కేసులో నిందితుల అరెస్ట్

ధర్మపురి, ఏప్రిల్ 3: ధర్మపురి మండలంలోని రాయపట్నం భారత్ పెట్రోల్ బంక్ వద్ద మహిళ మెడలో నుంచి చైన్ స్నాచింగ్ పాల్పడిన కేసులో సిలిగిరి సందీప్ (24), ముంజ రాజేందర్ (19), పోతు అక్షయ్‌కుమార్ (24), మాదస్తు అలేఖ్య (31) అనే నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం రాత్రి సీఐ రాంనర్సింహారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలు వెల్లడించారు. కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన నిందితులు ముఠాగా ఏర్పడి జల్సాలకు అలవాటు పడ్డారు. గత నెల 29న రాయపట్నం గ్రామంలో మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు పుస్తెల తాడును అపహరించారు. అక్కడి నుంచి తమ బైక్ పైన వెళ్లి చోరీ చేసిన బంగారాన్ని గత నెల 30న భీంగల్ గ్రామంలో విక్రయించేందుకు ప్రయత్నించారు. నిందితులు సిలిగిరి సందీప్, ముంజ రాజేందర్ కలిసి పోతు అక్షయ్‌కుమార్ అతని భార్య మాదస్తు అలేఖ్య సహాయంతో దొంగిలించిన పుస్తెల తాడును మంచిర్యాలలో విక్రయించేందుకు బయల్దేరారు. రాయపట్నం వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనాలపైన ఉన్న నలుగురు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. దీంతో నిందితులను పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రెండు మోటార్ బైక్‌లు, 23 గ్రాముల పుస్తెల తాడు, మూడు సెల్‌ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను పట్టుకోవటంలో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందిని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ప్రత్యేకంగా అభినందించినట్లు డీఎస్పీ రఘుచందర్ తెలిపారు.

వరదకాలువలో దూకి మహిళ ఆత్మహత్యాయత్నం

మల్యాల, ఏప్రిల్ 3: అనార్యోగంతో బాధపడుచున్న ఓ మహిళ వరద కాలువలో దూకి ఆత్మహత్యయత్నం చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. మేడిపల్లి మండలం కొండాపూర్‌కు చెందిన బొల్లె లక్ష్మి అనే మహిళ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో బుధవారం మల్యాల క్రాస్ రోడ్డు నుంచి మల్యాల వచ్చే మార్గంలో గల వరదకాలువలో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానికులు గమనించి 100కు సమాచారం అందించారు. దీంతో బ్లూకోల్ట్ పోలీసులు ప్రసాద్, నర్సింగరావు అక్కడకు చేరుకొని మహిళను సురక్షితంగా బయటకు తీశారు. నీళ్ల తక్కువ ఉండడంతో ప్రమాదం తప్పినట్లు అయింది. ఈ మేరకు పోలీసులు ఆమే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

దివ్యాంగులు, వయో వృద్ధుల కోసం చేయూత వాహనం

గణేష్‌నగర్, ఏప్రిల్ 3: ఆపదలో ఉన్న వికలాంగులు, వయోవృద్ధులను ఆదుకునేందుకు ఉమ్మడి జిల్లాకు చేయూత వాహనం మంజూరైందని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని దివ్యాంగులను ఆదుకునేందుకు ఈ వాహనాన్ని వారికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆపదలో సహాయం అవసరమైన వయోవృద్ధులు 14567 టోల్ ఫ్రీ నెంబరుకు, దివ్యాంగులు 155326 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలని తెలిపారు. ఫోన్ కాల్ స్వీకరించిన ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి అవసరాన్ని బట్టి చేయూత వాహనం ద్వారా వయోవృద్ధులు, దివ్యాంగుల వద్దకు చేరుకుంటారని తెలిపారు. వారికి అవసరమైన సహాయం అందిస్తారన్నారు. వారి పరిస్థితిని బట్టి చేయూత వాహనంలో వారిని ఆస్పత్రికి, కుటుంబ సభ్యుల వద్దకు తరలిస్తారని తెలిపారు. టోల్ ఫ్రీ నంబరు సేవలు, చేయూత సేవలను ఆపదలో ఉన్న వయోవృద్ధులు, దివ్యాంగులు వినియోగించుకోవాలని కోరారు.

దేశానికి ఆదర్శంగా కేడీసీసీ బ్యాంకు

● టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 3: సమష్టి కృషితోనే కేడీసీసీ బ్యాంకు దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని టెస్కాబ్, కేడీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. సహకార రంగంలో తెలంగాణ సహకార వ్యవస్థ దేశానికే రోల్‌మోడల్ అని అందులోనూ మన జిల్లా బ్యాంకు అన్ని రంగాల్లో కూడా ఆదర్శంగా ఉందన్నారు. ఇది పాలకవర్గం, ఉద్యోగులు, సభ్యుల సమష్టి సహకారంతోనే సాధ్యమైందని టెస్కాబ్, కేడీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేడీసీసీబీ 100.10 కోట్ల రూపాయల లాభాలను గడించడంతో పాటు రుణాల వసూళ్ల, డిపాజిట్ల సేకరణలోనూ అగ్రగామిగా నిలువడంతో పాలకవర్గం, అధికారులు, ఉద్యోగులందరినీ అభినందించారు. బుధవారం కరీంనగర్‌లోని కేడీసీసీబీ సమావేశ మందిరంలో జిల్లాలోని కేడీసీసీబీ పాలకవర్గం, మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, కార్యదర్శులు, ఇతర ఉద్యోగులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న కేడీసీసీ బ్యాంకును 2011 నుంచి లాభాల్లోకి తీసుకువచ్చామన్నారు. ఇక అప్పటి నుంచి లాభాల్లోనే ఉండడంతో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సహకార సంఘాలు, బ్యాంకుల ప్రతినిధులు ఇక్కడికి వచ్చి మనం అమలు చేస్తున్న డిజిటల్, గవర్నింగ్, సుపరిపాలన వంటి సేవలను అధ్యయనం చేస్తున్నారని అన్నారు. గంభీరావుపేట సొసైటీ, కేడీసీసీబీతోనే తనకు ఈ గుర్తింపు వచ్చిందని అన్నారు. పంట రుణాల మంజూరులో జిల్లాలో ఎస్‌బీఐ, యూబీఐ తర్వాత మూడో బ్యాంకు కేడీసీసీబీయేనని అన్నారు. దేశంలోనే 28శాతం పంట రుణాలు ఇస్తున్నది మనమేనని, మరెక్కడ కూడా 12శాతానికి మించి పంట రుణాలు ఇవ్వడం లేదని అన్నారు. సన్న, చిన్నకారు రైతులే మన వద్ద రుణాలు తీసుకుంటారని, వారి పట్ల కఠినంగా వ్యవహరించకుండా వాణిజ్య, ఇతర రుణాలపై దృష్టిపెట్టాలని సూచించారు. బ్యాంకు సీఈవో సత్యనారాయణరావు టీంవర్క్ బాగా ఉందని అన్నారు. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి బ్యాంకులో నిర్ణయాలు తీసుకుంటూ మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో సీఈవో సత్యనారాయణరావు, వైస్ చైర్మన్ రమేశ్, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ డైరెక్టర్ పుచ్చిడి మోహన్‌రెడ్డి, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు హన్మంతరావు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



బ్యాంకు సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు

యువతి ఆత్మహత్య



శైలజ(ఫైల్)

తంగళ్లపల్లి, ఏప్రిల్ 3: ఆర్థిక ఇబ్బందులకు తోడు, తన పెళ్లి కుటుంబ సభ్యులకు భారమవుతుందని మనస్తాపం చెందిన యువతి అత్తరి శైలజ (19) ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన అత్తరి లక్ష్మి కూతురు శైలజ ఇంటర్మీడియట్ వరకు చదివి మధ్యలోనే ఆపేసింది. పది సంవత్సరాల క్రితం తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా తల్లి లక్ష్మి కూలి పనిచేస్తూ పిల్లలను పోషిస్తోంది. ఈ క్రమంలో నాలుగు నెలల క్రితం శైలజకు నిశ్చితార్థం జరిగింది. పెళ్లి దగ్గర పడుతుండడం ఆర్థిక ఇబ్బందుల్లో కుటుంబం ఉండడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రూ.7,650 పలికిన పత్తి ధర

జమ్మికుంట, ఏప్రిల్ 3: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.7,650 పలికింది. బుధవారం మార్కెట్ యార్డుకు 52మంది రైతులు 694క్వింటాళ్ల విడి పత్తి, నలుగురు రైతులు ఏడు క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. కనిష్ఠ ధర రూ.6,300 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

ఇరాక్ నుంచి స్వగ్రామం చేరిన మృతదేహం



వెంకటేశం (ఫైల్)

ఇల్లంతకుంట, ఏప్రిల్ 3: ఉపాధి కోసం ఇరాక్ వెళ్లగా అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఒగులాపూర్ గ్రామానికి చెందిన బైరి వెంకటేశం (40) మృతదేహం బుధవారం స్వగ్రామానికి చేరింది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. గ్రామంలో సరైన ఉపాధి లేకపోవడంతో వెంకటేశం ఎనిమిది సంవత్సరాల క్రితం ఇరాక్ వెళ్లాడు. గత సంవత్సరం డిసెంబరు నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేశం మృతి చెందాడు. మృతదేహాన్ని తెప్పించాలని కుటుంబీకులు ప్రయత్నం చేయడంతో మూడు నెలలకు స్వగ్రామం చేరింది. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబీకులను ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నకిలీ వీసా కేసులో కేరళ ఏజెంట్ అరెస్ట్

మెట్‌పల్లి, ఏప్రిల్ 3: మెట్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని పలువురికి గల్ఫ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేసి నకిలీ వీసాలు ఇచ్చి మోసం చేసిన కేరళ రాష్ట్రానికి చెందిన ఏజెంట్‌ను అరెస్ట్ చేసినట్లు సీఐ నవీన్‌కుమార్, ఎస్సై చిరంజీవి తెలిపారు. బుధవారం మెట్‌పల్లి పోలీసుస్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పలు జిల్లాలకు చెందిన గల్ఫ్ బాధితులను దుబాయికి పంపిస్తామని ఐదుగు రు ఏజెంట్లుగా ఏర్పడ్డారు. వీరిలో మెట్‌పల్లి పట్టణానికి చెందిన అల్లా రమేష్ అనే వ్యక్తి జిల్లాకు చెందిన 40 మంది గల్ఫ్ బాధితులను దుబాయికి పంపిస్తానని నమ్మబలికాడు. ఏజెంట్ జనవరిలో ఒక్కొక్కరి వద్ద నుంచి రూ. 26,500ల చొప్పున మొత్తం సుమారు రూ. 10లక్ష లను వసూలు చేసి నకిలీ విసాలు అందజేశాడు. వారు దుబాయి పోదామని ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లగా అక్కడి అధికారులు పరిశీలించి ఇవి నకిలీ వీసాలని పంపించేశారు. దీంతో వారు మోసపోయామని గుర్తించి మెట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 48, 51, 52, 67 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసుకుకొని దర్యాప్తు చేసి ఏ1గా ఉన్న అల్లా రమేష్‌ను ఫిబ్రవరిలో అదుపులోకి తీసుకొని విచారించగా ఇందులో మొత్తం ఐదుగురు ఉన్నట్లు తెలుపగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ఏ2గా ఉన్న కేరళ రాష్ట్రానికి చెందిన మహ్మద్ హసీఫ్‌ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు.



వివరాలు తెలుపుతున్న సీఐ నవీన్‌కుమార్, ఎస్సై చిరంజీవి

హత్య కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 3: వరకట్న హత్య కేసులో నిందితుడికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ.30 వేల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జ్ ఎన్ ప్రేమలత బుధవారం తీర్పు ఇచ్చారని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన రేవతి అలియాస్ శిరీషకు 2017లో కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కంటే నరేష్ అనే వ్యక్తితో వివాహమైంది. పెళ్లి సమయంలో రూ. 10.50 లక్షలతో పాటు 11 తులాల బంగారం, ఇతర లాంఛనాలు ఇచ్చి పెళ్లి చేశారని ఎస్పీ తెలిపారు. ఏడాదిలో కూతురు జన్మించింది. తర్వాత అదనపుకట్నం, రెండు తులాల బంగారం, గొర్రెలు, ఒక ప్లాట్ ఇవ్వాలని వేధింపులు గురి చేశారని తెలిపారు. వేధింపులకు భరించలేక 19 మార్చి 2021న శిరీష ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి ఆమె భర్త నరేష్, అత్త, మామ, ఆడబిడ్డను రిమాండ్‌కు తరలించారు. అప్పటి డీఎస్పీ చంద్రకాంత్ కోర్టులో చార్జిషీట్ వేయగా కోర్టు కానిస్టేబుల్ మోహన్ సిఎంఎస్ కానిస్టేబుల్స్ నరేందర్, లతీఫ్‌లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా స్పెషల్ పిపి నర్సింగరావు కేసు వాదించారని తెలిపారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత నేరం రుజువు కావడంతో నిందితుడైన కంటె నరేష్‌కు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు రూ. 30 వేల జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

● 210 గ్రాముల గంజాయి పట్టివేత ● ద్విచక్ర వాహనం స్వాధీనం

కోరుట్ల, ఏప్రిల్ 3: నిజామాబాద్ నుంచి కోరుట్లకు గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ సురేష్‌బాబు తెలిపారు. బుధవారం పట్టణంలోని సీఐ కార్యాలయంలో వివరాలను ఎస్ఐలు కిరణ్‌కుమార్, శ్వేతలతో కలిసి వివరాలను వెల్లడించారు. కోరుట్ల పట్టణంలోని హాజీపుర ప్రాంతానికి చెందిన మహ్మద్ షబ్బీర్ అనే వ్యక్తి టీఎస్ 02 ఈడీ 0698 నంబర్ గల ద్విచక్ర వాహనంపై నిజామాబాదు నుంచి కోరుట్లకు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టణంలోని వెటర్నరీ కళాశాల వద్ద మంగళవారం రాత్రి ఎస్ఐ శ్వేత వాహనాలు తనిఖీ చేస్తుండంగా మెట్‌పల్లి నుంచి కోరుట్ల వైపు వస్తున్న మహ్మద్ షబ్బీర్ నడిపిస్తున్న ద్విచక్ర వాహనంను తనిఖీ చేయగా వాహనంలో 210 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. గత కొన్ని రోజులగా మహ్మద్ షబ్బీర్ నిత్యం నిజామాబాదు నుంచి కోరుట్లకు గంజాయి తరలించి పట్టణంలో విక్రయించేవాడని తెలిపారు. మహ్మద్ షబ్బీర్‌తో పాటు అతని వాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్ల తెలిపారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ శ్వేత సిబ్బందిని అభినందించారు.



నిందితుడిని అరెస్టు చూపుతున్న పోలీసులు

వివాహిత అనుమానాస్పద మృతి



సుధారాణి(ఫైల్)

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 3: వారిద్దరిది ప్రేమ పెళ్లి... వీరికి ఓ బాబు పుట్టాడు. బాబు పుట్టి వెంట్రుకల కార్యం చేసేందుకు తల్లిదండ్రులు సిద్ధమయ్యారు. శుభకార్యానికి ఒక రోజు ముందే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం విషాదం నింపింది. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన రంజిత్ ధర్మపురి మండలం తిమ్మాపూర్‌కు చెందిన సుధారాణిని ప్రేమించి 2020లో కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరు కొన్ని రోజులుగా జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ సమీపంలో నివాసం ఉంటున్నారు. వీరికి హర్షవర్ధన్ అనే మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. కుమారుడి పుట్టివెంట్రుకల శుభకార్యాన్ని నిర్వహించేందుకు గురువారం ముహూర్తం నిర్ణయించుకున్నారు. అయితే బుధవారం ఉదయం సుధారాణి(26) అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. సుధారాణి భర్త రంజిత్ పథకం ప్రకారం వేధింపులకు గురిచేసి హత్యకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ మృతురాలి తల్లి వసంత పోలీసులకు ఫిర్యాదు చేసింది. జగిత్యాల డీఎస్పీతో పాటు సీఐ, ఎస్సైలు రంగంలోకి దిగి పూర్తి వివరాలు సేకరించారు. సుధారాణి మృతదేహాన్ని పరిశీలించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బైండోవర్ నిబంధనల ఉల్లంఘన : రూ. లక్ష జరిమానా

కోనరావుపేట, ఏప్రిల్ 3: బైండోవర్ నిబంధన ఉల్లంఘించిన వ్యక్తికి లక్ష రూపాయలు జరిమానా విధించినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన అలిపిరి ఆదిరెడ్డి గతంలో రాత్రిపూట ఇసుక అక్రమ రవాణా చేస్తూ కోనరావుపేట పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. లక్ష రూపాయల పూచికత్తు మీద వదిలిపెట్టారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి మూలవాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ కోనరావుపేట ఎస్సై ఆంజనేయులుకు ఇటీవల పట్టుబడగా కేసు నమోదు చేశారు. బుధవారం లక్ష రూపాయలను ట్రెజరీలో జమచేయడం జరిగిందని అన్నారు. బైండోవర్ నిబంధనలను ఎవరూ ఉల్లంఘించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భక్తుల ఇంటికే భద్రాద్రి తలంబ్రాలు

భగత్‌నగర్, ఏప్రిల్ 3: శ్రీరామనవమిని పురస్కరించుకుని భక్తుల ఇంటికే భద్రాద్రి కల్యాణ తలంబ్రాలు అందించే కార్యక్రమానికి ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. బుధవారం కరీంనగర్ రీజినల్ మేనేజర్ ఎస్ సుచరిత ఆధ్వర్యంలో తలంబ్రాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17న జరగబోయే శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కల్యాణ తలంబ్రాలను టిఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా అందిస్తామన్నారు. 4వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 151 రూపాయలు చెల్లించి కల్యాణ తలంబ్రాలను బుక్ చేసుకోవాలన్నారు. ఆర్టీసీ వెబ్‌సైట్‌తో పాటు, అన్ని కార్గో బుకింగ్ కౌంటర్లలో, మార్కెటింగ్ ఏజెంట్ల వద్ద కూడా బుకింగ్ సదుపాయం ఉందన్నారు. మరిన్ని వివరాలకు కరీంనగర్ జిల్లా లాజిస్టిక్స్ మేనేజర్ ఎస్ సదాశివ్ సెల్ నెంబర్ 8125459004 సంప్రదించాలన్నారు. తలంబ్రాలు బుక్ చేసుకొనుటకు రీజినల్ మార్కెట్ ఎగ్జిక్యూటివ్ రాజు 9154298581, కరీంనగర్ 9154298561, జగిత్యాల 9985222739, మెట్‌పల్లి 9154298574, హుజూరాబాద్ 9573851108,గోదావరిఖని 9154298554, కోరుట్ల 9963961503,సిరిసిల్ల 9154298576, హుస్నాబాద్ 9951819588 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

హోటళ్లు, బేకరీ, మెస్‌లపై విజిలెన్స్ దాడులు

● శాంపిళ్ల సేకరణ, జరిమానా

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 3 : కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి, విక్రయాలు జరుపుతున్నారనే ఫిర్యాదులపై కరీంనగర్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసు అధికారులు బుధవారం కరీంనగర్‌లోని పలు హోటళ్లు, బేకరీలు, మెస్, రెస్టారెంట్‌లపై దాడులు నిర్వహించారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కరీంనగర్ పలు హోటళ్లలో తణిఖీలు చేశారు. విజిలెన్స్ పోలీసులతో పాటు ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ శానిటేషన్ అధికారులు సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా కిచెన్‌లలో ఆహార పదార్థాలను తనిఖీ చేసి, శాంపిళ్లను సేకరించారు. ఈ శాంపిళ్లను హైద రాబాద్ నాచారంలోని ఫుడ్ సేఫ్టీ ల్యాబ్(ఎఫ్‌ఎస్‌ఎల్)కు పంపించి, పరీక్షల నివేదిక వచ్చిన అనంతరం చర్యలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ శ్రీనివాసరావు, కరీంనగర్ ఇంచార్జి ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సుజాతలు మాట్లాడుతూ కల్తీ ఆహారపదార్థాలు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్‌లో పలు హోటళ్లు, రెస్టారెంట్, మెస్‌లలో వంట గదులను శుభ్రంగా ఉంచడం లేదని, ఆహార పదార్థాల నిలువచేయటం, నాణ్యతపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు నాణ్యతమైన, కల్తీలేని ఆహారపదార్థాలు విక్రయించాలని, నిబంధనలు అతిక్రమించితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతాయన్నారు. ఇప్పటికే తీసుకున్న శాంపిళ్ల రిపోర్ట్ వచ్చిన తరువాత కేసులు నమోదు చేసి, జరిమానా విధిస్తామన్నారు. మైసూర్ బేకరీలో కిచెన్ అపరిశుభ్రంగా ఉందని తనిఖీలలో వెల్లడి కావటంతో మున్సిపల్ శానిటరీ అధికారులు మైసూర్ బేకరీ యజమానికి 2 వేల జరిమానా విధించారు. కిచెన్ శుభ్రంగా లేకుంటే కేసు నమోదు చేయటంతో పాటు, బేకరీని సీజ్ చేయనున్నట్లు యజమానికి నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు వరుణ్, అనిల్, ప్రసద్, తహసీల్దార్ దినేష్ పాల్గొన్నారు.



హోటల్‌లో తనిఖీ చేస్తున్న విజిలెన్స్, ఫుడ్‌సేఫ్టీ అధికారులు

పోలీసుల కస్టడీలో ప్రజాప్రతినిధుల భర్తలు

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 3: నకిలీ ధ్రువపత్రాలు సృష్టించడమే గాక, బాధితుని భూమి ఆక్రమణకు పాల్పడిన చింతకుంట మాజీ సర్పంచ్, కొత్తపల్లి జెడ్పీటీసీ భర్త పిట్టల రవీందర్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. అలాగే నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి, ఒకే భూమిని పలువురికి విక్రయించి, ముందుగా కొనుగోలు చేసిన విక్రయదారులను మోసం చేసిన విషయంలో 7వ డివిజన్ కార్పొరేటర్ భర్త ఆకుల ప్రకాష్‌ను పోలీసులు కస్టడీకి తీసుకుని విచా రిస్తున్నారు. భూకబ్జాల కేసుల్లో మార్చి 26న పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుల్లో మరింత లోతుగా విచారించి, సమాచారాన్ని రాబట్టేందుకు పోలీసులు కోర్టులో కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేయగా ఈ మేరకు పిట్టల రవీందర్‌ను 48 గంటల కస్టడీకి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి గురువారం ఉదయం 10 గంటల వరకు కోర్టు అనుమతించింది. అలాగే ఆకుల ప్రకాష్‌ను కూడా బుధవారం ఉదయం 10 గంటల నుంచి గురువారం ఉదయం 10 గంటల వరకు 24 గంటల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది. దీంతో కరీంనగర్ రూరల్ సీఐ ఎ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఇద్దరిని కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. విచారణలో భాగంగా పిట్టల రవీందర్, ఆకుల ప్రకాశ్‌ల ఇళ్లల్లో బుధవారం సోదాలు జరిపారు. ఈ సోదాల్లో కేసుకు సంబంధించిన పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు.



ఆకుల ప్రకాష్‌ను కస్టడీకి తీసుకున్న పోలీసులు



పిట్టల రవీందర్‌ను కస్టడీకి తీసుకున్న పోలీసులు

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 3: మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన రాచకొండ అశోక్ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. అశోక్ ఇల్లంతకుంటకు వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా పండలాపూర్ గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీనితో గాయపడిన అశోక్‌ను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసు

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 3: మండలంలోని తారుపెల్లి గ్రామంలో బాసిరి మోహన్, అతడి సమీప బంధువైన శ్రీనివాస్‌ను వ్యక్తిగత కక్షలతో అదే గ్రామానికి చెందిన బాసిరి అంజయ్య, బాసిరి సంపత్, బాసిరి సురేష్‌లు వారి ఇంటికి వెళ్లి కొట్టి గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. గాయాలపాలైన మోహన్, శ్రీనివాస్‌ను వైద్యం కోసం ఆసుపత్రికి తరలించి బాధితుడి భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు బాసిరి అంజయ్య, బాసిరి సంపత్, బాసిరి సురేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపారు.

ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 3 : గ్రామాల్లో చేపడుతున్న ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని అందుగులపల్లిలో చేపడుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధి కూలీలకు ఎంపీటీసీ పందిళ్ల లక్ష్మణ్, ఎంపీడీవో శ్రీనివాస్‌లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వారి వెంట ఏపీవో రమేష్‌బాబు, టిఏ దివ్య, పంచాయితి కార్యదర్శి కిషోర్, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ తదితరులు ఉన్నారు.

రేపు పుట్ట నారాయణ వర్ధంతి

కోల్‌సిటీటౌన్, ఏప్రిల్ 3: సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ వర్ధంతి శుక్రవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని స్నేహసాహితీ గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు పుట్ట రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. సభకు కార్మికులు, కార్మిక సంఘాలు, విద్యావంతులు, ప్రజాసంఘాలు హాజరు కావాలని కోరారు.

ఓటు హక్కుపై అవగాహన

ఓదెల, ఏప్రిల్ 3 : మండలంలోని లంబాడి తండ, నాంసానిపల్లిలో బుధవారం తెలంగాణ సంస్కృతి సారధి కళాకారుల బృందం సభ్యులు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, బేటీ బచావో, బేటీ పడావోపై కళాకారులు పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, బుర్ర శంకర్, కొండ్ర వెంకన్న, సలేంద్ర రాజయ్య, జిన్నరమ, దీకొండ శ్రావణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న వర్ధంతి

ఎలిగేడు, ఏప్రిల్ 3 : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో బుధవారం బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయిపాపన్న వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు

సుల్తానాబాద్, ఏప్రిల్ 3: సుల్తానాబాద్ మండలంలోని రామునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి అక్కడ మట్టి తవ్వకాలు చేస్తున్న జేసీబీని సీజ్ చేయడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు. ఈ మట్టి తవ్వకాలకు ప్రభుత్వ పరమైన ఎలాంటి అనుమతులు లేవని ఆయన వివరించారు. కాగా మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి.

ముగిసిన రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం

కమాన్‌పూర్, ఏప్రిల్ 3 : కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిపల్లెలో రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం బుధవారంతో ముగిసింది. గౌడ కులస్థులు భారీ ఎత్తున మహిళలు ఎల్లమ్మ తల్లి వద్ద పూజలను నిర్వహించారు. గుడి ఆవరణలో పంజాల పూజారులు పట్నాలు వేశారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేత

రామగిరి, ఏప్రిల్ 3: వేసవిని దృష్టిలో ఉంచుకొని బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పనిచేసే ఉపాధిహామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందించడంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్‌లకు ఓఆర్ఎస్ కిట్‌ను అందజేశారు. అనంతరం మండల కార్యాలయం, పన్నూరు బస్‌స్టాండ్‌లో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో శైలాజ, ఏఈ రవీకుమార్, ఎంపీవో, జీపీ స్పెషల్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి'

గోదావరిఖని, ఏప్రిల్ 3: పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ గెలుపు కోసం మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలోకృషి చేస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ జరిగిన విలేకరుల సమావేశంలో మక్కాన్‌సింగ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు ఎమ్మెల్యేలు విజయరమణారావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్, కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ కమిటీలపై అవగాహన

జూలపల్లి, ఏప్రిల్ 3 : మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో పద్మజ ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ కమిటీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంఈవో కవిత, డిప్యూటీ తహసీల్దార్ అబుబాకర్, ఏఈ సువిశాల, డాక్టర్ సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంకర వేశారు.. బీటీ మరిచారు..

- దుమ్ముతో దెబ్బతింటున్న పంటలు - ఇబ్బందులు పడుతున్న ప్రజలు - పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



అందుగులపల్లి-దేవునిపల్లి గ్రామాల మధ్య రోడ్డుపై వేసిన కంకర



పంటలపై దుమ్ము పడకుండా ఏర్పాటుచేసిన చీరలు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 3 : గత ప్రభుత్వ హయాంలో మండలంలోని అందుగులపల్లి నుంచి దేవునిపల్లి వరకు మంజూరైన డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 3కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.5 కోట్లు మంజూరు చేశారు. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పనులు పూర్తి కాలేదు. రోడ్డును వెడల్పు చేసి కంకర పోసి, మట్టితో చదును చేశారు. ఆరు నెలలు గడిచినప్పటికి కంకరపై బీటీ వేయకపోవడం వల్ల రోడ్డుపై మట్టి కొట్టుకుపోయి దుమ్ముధూళి లేస్తోంది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. లేచిన దుమ్ము రోడ్డు పక్కనున్న పంటపొలాలు, కూరగాయల తోటలపై పడడంతో పంట దెబ్బతిని రైతులు నష్టపోతున్నారు. పంటలను కాపాడుకునేందుకు కొంతమంది చీరలను రక్షణగా ఏర్పాటు చేసుకున్నారు. అయినా కూడా ఫలితం లేకుండా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

● దుమ్ముతో పంటల దిగుబడి తగ్గింది

- కోయ్యాడ ఆనంద్, రైతు, అందుగులపల్లి



రోడ్డు పక్కనే రెండెకరాల్లో కూరగాయల పంట సాగు చేశాను. ప్రస్తుతం కూరగాయలు అమ్ముకునే దశకు చేరుకున్నాయి. రోడ్డుపై ఉన్న దుమ్ముధూళి వచ్చి మొక్కలపై పడుతుండటంతో మొక్కలు చనిపోతున్నాయి. సక్రమంగా నీరు లేకుండా కొన్ని ఎండిపోతే దుమ్ముధూళితో మిగతా మొక్కలు ఎండిపోతున్నాయి. కోల్పోయిన పంటకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలి.

● రోడ్డు నిర్మాణం చేపట్టాలి..

- పందిళ్ల లక్ష్మణ్, ఎంపీటీసీ, అందుగులపల్లి



గత ప్రభుత్వం అందుగులపల్లి నుంచి దేవునిపల్లి రెండు గ్రామాల సౌకర్యార్థం మంజూరు చేసిన బీటీ రోడ్డును పూర్తిచేయాలి. మధ్యలో నిలిపివేయడంతో రెండు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే నిర్మాణం పూర్తి చేసి ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. రోడ్డు నిర్మించి ప్రజల ఇబ్బందులు తొలగించాలి.

పోచమ్మ ఆలయాల్లో భక్తుల సందడి



పోచమ్మగుడిలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 3: గోదావరిఖని పట్టణంలోని అన్ని పోచమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రతి ఏడాది ఉగాది ముందు గ్రామ దేవత అయిన పోచమ్మకు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లిస్తుంటారు. భక్తులు ఉదయం 6గంటల నుంచే చౌరస్తా, తిలక్‌నగర్, విఠల్‌నగర్, ఫైవింక్లయిన్, చంద్రబాబుకాలనీ, ఐటీకాలనీ, పవర్‌హౌస్‌కాలనీల్లో పోచమ్మ ఆలయాల్లో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కల్లు, బెల్లంశాఖంతో మొక్కులు సమర్పించారు. పలు కాలనీల నుంచి పెద్ద ఎత్తున భక్తులు డప్పుచప్పుళ్ల మధ్య పోతరాజు నృత్యాలతో ఆలయాలకు తరలివచ్చారు. అనంతరం ఆలయాల్లో మేకలు, కోళ్లను బలి ఇచ్చారు.

సుల్తానాబాద్ : మండలంలోని అల్లీపూర్, రేగడిమద్దికుంట గ్రామాలలో గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పండుగ ముందు పోచమ్మ బోనాలు సమర్పించి మొక్కులు తీర్చడం ఆనవాయితీగా వస్తోందని, ఈ ఏడాది కూడా సొసైటీ ఆధ్వర్యంలో బోనాలు ఉత్సవాలు జరపుకుంటున్నట్లు డైరెక్టర్ గట్టు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నల్ల పౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్‌రెడ్డి పాల్గొనగా సొసైటీ వారు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్, వెంకటేశం, చందు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం

సుల్తానాబాద్, ఏప్రిల్ 3: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి, మండల ప్రత్యేక అధికారి రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఎంపీవో ఫయాజ్ అలీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్ : మండలంలోని అప్పన్నపేటలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ ప్రారంభించారు. ఎంపీవో సుదర్శన్, ఏపీవో రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఓదెల : మండల రెవెన్యూ కార్యాలయం ముందు బుధవారం తహసీల్దార్ యాకాయ్యా చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, మాజీ ఎంపీపీ బుద్దే రామస్వామి, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, రాగిడి రవీందర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడు : మండల కేంద్రంలో చలివేంద్రాన్ని తహసీల్దార్ స్వర్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆకుల సౌమ్య, ఆర్ఐ శైలజ, కరోబార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ జాహెద్ పాషా బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. డిప్యూటీ తహసీల్దార్ దీరజ్ కుమార్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

స్టేడియంలో కోతుల బెడద

- భయాందోళనలో వాకర్స్
- కార్పొరేషన్, సింగరేణి అధికారులు పట్టించుకోవాలని విజ్ఞప్తి



స్టేడియంలో తిరుగుతున్న కోతులు

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 3: రామగుండం కార్పొరేషన్‌లోని ఇండ్లపై, స్టేడియంలో వాకర్లపై కొన్ని నెలలుగా కోతులు దాడులు చేస్తూ బెంబేలెత్తిస్తున్నాయి. కార్పొరేషన్‌లోని పలుకాలనీల్లో ఉదయం ఇళ్లలోకి చొరబడి బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇంట్లోని వస్తువులను చిందరవందర చేస్తూ దాడులు చేస్తున్నాయి. సింగరేణి స్టేడియంలో రోజూ ఉదయం పెద్దఎత్తున గుంపులుగుంపులుగా వస్తున్న కోతులు వాకర్స్‌పై దాడి చేస్తున్నాయి. మంగళవారం వాకింగ్ చేస్తున్న ఓ మహిళ చుట్టూ కోతులు చేరి భయభ్రాంతులకు గురిచేయగా, క్రికెట్ ఆడుతున్న పిల్లలపై కూడా దాడికి యత్నించాయి. దీంతో వాకర్స్‌ను కోతులను తరిమే ప్రయత్నం చేశారు. 15రోజుల క్రితం లెనిన్‌నగర్‌లో కొండ్ర వెంకట్ అనే ఆటో డ్రైవర్‌పై కోతులు ఎగబడి దాడి చేశాయి. నెలరోజుల క్రితం ఉదయ్‌నగర్‌లోని జల్లి రాయమల్లమ్మపై కోతులు దాడి చేయగా కిందపడి ఆమె కాలు విరిగింది. ఇలా రోజు ఒక చోట కోతులు నానా హంగామా సృష్టిస్తున్నా సింగరేణి అధికారులు కానీ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ కోతుల భారి నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

వాకింగ్ చేయాలంటేనే భయం వేస్తోంది..

- పల్లెర్ల రమేష్



గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉదయం వాకింగ్ చేయాలంటేనే భయం వేస్తోంది. పదుల సంఖ్యలో కోతులు గుంపులు గుంపులుగా వచ్చి దాడి చేస్తున్నాయి. రోజుకు ఇద్దరుముగ్గురు కోతుల దాడికి గురి కావాల్సి వస్తోంది. అధికారులు తగిన చర్యలు చేపట్టాలి.



వేసవి దృష్ట్యా పని వేళలు మార్చాలి



వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 3: వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా పనివేళలను మార్చాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున కార్మికుల ఆరోగ్య సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దుమ్ము నియంత్రణకు ట్యాంకర్ల సంఖ్య పెంచాలని, రెస్ట్ హాల్‌తో పాటు క్యాంటీన్‌లో కూలర్లు ఏర్పాటు చేయాలని, డస్ట్ మాస్కులు ఇవ్వాలని, సీహెచ్‌పీ సర్ఫేస్ ఫీడర్ వద్ద పర్మినెంట్ ట్రిప్‌మెన్ షెల్టర్ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. వినతి పత్రాలు ఇచ్చిన వారిలో యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు ఉల్లి మొగిలి, ఆర్జీ-2 అధ్యక్షుడు కుంట ప్రవీణ్, నాయకులు సంపత్, రాంప్రసాద్, భూమయ్య, సాంబరావు, సారంగం, వినేష్ ఉన్నారు.

ఎంవీటీసీలో...

ఆర్జీ-2 ఎంవీటీసీలో వసతులు కల్పించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ నాయకులు మేనేజర్ రంగారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. అన్ని గదులలో ఏసీ సౌకర్యం కల్పించాలని, కార్ షెడ్ నిర్మించాలని, క్యాంటీన్ సదుపాయంతో పాటు అదనంగా తాగునీటి కోసం వాటర్ కూలర్ ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో భీముని సత్యనారాయణ, చల్ల శ్రీనివాస్, ఆకుల రాజయ్య, శ్రీనివాస్, కమలాకర్, శుభకుమార్, రమేష్ ఉన్నారు.

అభివృద్ధిలో సూపర్‌వైజర్ల పాత్ర కీలకం

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 3: సింగరేణి అభివృద్ధిలో సూపర్‌వైజర్ల పాత్ర కీలకమైనదని ఓసీపీ-1 ప్రాజెక్టు ఆఫీసర్ రాధాకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ప్రాజెక్టు కాన్ఫరెన్స్ హాల్‌లో సూపర్‌వైజర్లతో జరిగిన సమావేశంలో పీవో మాట్లాడారు. నేటి పోటీ మార్కెట్‌లో సింగరేణి నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత, మరింత పెరగాలని అన్నారు. దీనికి కోసం ప్రతి అధికారి, సూపర్‌వైజర్, కార్మికుడు చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. పూర్తి పని గంటలు సద్వినియోగం చేసుకోవడం, సూపర్‌వైజర్లు కార్మికులను చైతన్యపరుస్తూ ముందుకు నడిపించాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు ఉత్పత్తి వ్యయం, బొగ్గు రవాణా, అమ్మకం, ఎదురవుతున్న సవాళ్లపై చర్చించారు. సమస్యలను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పీఈ శ్రీనివాస్, మేనేజం ఉదయ్ హరిజన్, సేఫ్టీ ఆఫీసర్ కోటయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ సాయ్యకృష్ణ పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలను అందజేస్తున్న పీవో రాధాకృష్ణ

కార్మికులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలి

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 3: వార్షిక లక్ష్య సాధన కోసం శ్రమించిన కార్మికులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని ఆర్జీ-2 బ్రాంచి సెక్రెటరీ, వైస్‌ప్రెసిడెంట్ రవీందర్, అన్నారావు పేర్కొన్నారు. బుధవారం ప్రెస్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి లక్ష్యం 70.01 మిలియన్ టన్నులు, ఆర్జీ-2 ఏరియా సాధించడం అభినందనీయమని, కార్మికుల కృషి ఫలితంగా ఆర్జీ-2 ఏరియా 102 శాతం ఉత్పత్తి సాధించిందని తెలిపారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, యాజమాన్యం సైతం కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏఐటీయూసీ కృషి ఫలితంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి సింగరేణి పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్ ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. ఏరియాలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సెంట్రల్ వైస్‌ప్రెసిడెంట్ ఎల్ ప్రకాష్, నాయకులు ఎజ్జ రాజయ్య, మహేందర్, వెంకటేష్, దేవేందర్‌సింగ్, సతీష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సేవా అధ్యక్షురాలు అలివేణి

రామగిరి, ఏప్రిల్ 3: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే పలు ఉచిత వృత్తి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సేవా అధ్యక్షురాలు అలివేణి అన్నారు. బుధవారం స్థానిక సేవా భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రత్నాపూర్, జూలపల్లి, లద్నాపూర్, కల్వచర్ల, లొంకకేసారం గ్రామాల్లో నిర్వహించిన టైలరింగ్, డిజైనింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ, బ్యూటిషియన్ ఉచిత శిక్షణా కోర్సు తరగతుల ముగింపు కార్యక్రమానికి సేవా అధ్యక్షురాలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2023-24 సంవత్సరంలో వివిధ కోర్సుల్లో 11 బ్యాచ్‌ల నిరుద్యోగ మహిళలకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణా పూర్తి చేసుకున్న ప్రతి మహిళ స్వయం సమృద్ధి పొందాల్సిందిగా సూచించారు.

ఈ కార్యక్రమంలో అధికారులు రవీందర్‌రెడ్డి, గుర్రం శ్రీహరి, సునీల్ ప్రసాద్, ఉమాదేవి, రాయమల్లు, సుధాకర్‌తో పాటు సేవా సభ్యులు, శిక్షకులు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలి

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 3: రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్స్‌ని నియమించుకోవాలనీ ఆర్డీఓ బి.గంగయ్య తెలిపారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ 2024 ఏప్రిల్ ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఏప్రిల్ 14లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఒక పోలింగ్ బూత్ నుంచి మరొక బూత్‌కు బదిలీ చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు.

విద్యుత్ లైన్ల కింద పంట అవశేషాలకు నిప్పంటించొద్దు

పెద్దపల్లిటౌన్, ఏప్రిల్ 3: హైటెన్షన్ విద్యుత్ లైన్ల కింద ఉన్న పొలాలలో పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దని పవర్ గ్రిడ్ చీఫ్ మేనేజర్ పవన్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధిలోని 400 కేవీ విద్యుత్ లైన్ల కింద పంట అవశేషాలను తగలబెడితే మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని రామగుండం, రామగిరి, శ్రీరాంపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఓదెల, పాలకుర్తి, ముత్తారం, మంథని, కమానూర్, ఎలిగేడు మండలాల్లో చాలా గ్రామాల్లో 400 కేవీ విద్యుత్ లైన్ల కింద పంట సాగు ఎక్కువగా ఉందని తెలిపారు. పంట అవశేషాలను విద్యుత్ లైన్‌ల కింద తగలబెట్టడం వల్ల విద్యుత్ సరఫరా అంతరాయంతో పాటు జంతువులు, మానవులకు హాని జరిగే అవకాశం ఉందన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి పంట అవశేషాలను విద్యుత్ లైన్ల కింద తగలబెట్టడం మానుకోవాలని పేర్కొన్నారు.

పదవీ విరమణ పొందిన ఎంఈవోకు సన్మానం



సంపత్‌రావు దంపతులను సన్మానిస్తున్న ట్రస్మా బాధ్యులు

కోల్‌సిటీటౌన్, ఏప్రిల్ 3: ఇటీవల పదవీ విరమణ పొందిన రామగుండం మండల విద్యాధికారి పల్లెపాటి సంపత్‌రావును ట్రస్మా జిల్లా, రామగుండం కార్పొరేషన్ శాఖ ఘనంగా సన్మానించింది. బుధవారం గోదావరిఖని గీతాంజలి హైస్కూల్‌లో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎంఈవో పల్లెపాటి సంపత్‌రావు దంపతులను ట్రస్మా బాధ్యులు సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సంపత్‌రావు అందించిన సేవలను కొనియాడారు.

నూతన ఎంఈవోకు సత్కారం

రామగుండం నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఆరెపల్లి రాజయ్యను ట్రస్మా జిల్లా, కార్పొరేషన్ బాధ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంది రవీందర్‌రెడ్డి, చందుపట్ల తిరుపతిరెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షకార్యదర్శులు అదర్‌సండే సమ్మారావు, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్లు నాగరాజు, రవి, చంద్రమౌళి, వెంకటేశ్వరరావు, తిరుపతి, ఊర సమ్మిరెడ్డి, జ్యోతి, సునిత, ప్రసన్నకుమార్, రెహమాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా రాజేష్

కోల్‌సిటీటౌన్, ఏప్రిల్ 3: గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్(ఎఫ్ఏసీ)గా పి.రాజేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఆయనను అధ్యాపకులు, కళాశాల సిబ్బంది సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుబ్బారావు, గెస్ట్ ఫ్యాకల్టీ, సీనియర్ అసిస్టెంట్ మాతంగి శ్రీధర్, సిబ్బంది కోటి తదితరులు పాల్గొన్నారు.

'వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి'

ముత్తారం, ఏప్రిల్ 3: స్థానిక సంస్థల నుంచి చట్టసభల వరకు రాజకీయ రిజర్వేషనున్లు కల్పించాలని మంథని నియోజక వర్గంలోని ముత్తారం మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వరావు అన్నారు. బుధవారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికాలంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించినప్పుడే వారి పక్షాన ప్రశ్నించే గొంతుకు నాంది పలికే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సంక్షేమ పథకాల్లో 15శాతం వికలాంగులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్ పాల్గొన్నారు.

పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేయాలి

సుల్తానాబాద్, ఏప్రిల్ 3: ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేస్తూ ఆయా పాఠశాల అవసరాలను కమిటీ ద్వారా తీర్చుకోవాల్సి ఉందని అధికారులు తెలిపారు. సుల్తానాబాద్ మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో విద్యాశాఖ నుంచి రత్నాకర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ దివ్యదర్శన్‌రావు, ఐకేపీ ఏపీఎంలు శ్రీనివాస్, గీత, పంచాయితీ రాజ్ ఏఈ సతీష్, పలు గ్రామాలకు చెందిన గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 3: మండలంలోని మొట్లపల్లి గ్రామంలో నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి రామచంద్ర లక్ష్మణ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి శివాలయం నాగదేవత ఆలయాలకు కాంట్రాక్టర్ జిన్న శ్రీనివాసరెడ్డి బుధవారం లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఆ గ్రామం మాజీ సర్పంచ్ తులా మనోహర్‌రావు సహకారంతో గుడికి లక్ష రూపాయలు జిన్న శ్రీనివాస్‌రెడ్డి ఇవ్వడం పట్ల గ్రామస్థులు జిన్న శ్రీనివాసరెడ్డికి, తులా మనోహర్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులా మనోహర్‌రావు,ఆలయ కమిటీ సభ్యులు జంగా ప్రభాకర్‌రెడ్డి, గాదర్ల వెంకటేష్‌గౌడ్, దోమ్మటి పోచాలు, గాజర్ల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని శుభ్రం చేసి తీసుకురావాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీడీ రవీందర్

ఓదెల, ఏప్రిల్ 3: రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యంలో తాలు, మట్టి లేకుండా శుభ్రం చేసి తీసుకురావాలని డీఆర్‌డీఏ పీడీ రవీందర్ సూచించారు. బుధవారం మండలంలోని కొలనూర్, ఓదెల, పొత్కపల్లి గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీడీ రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాల్ ధాన్యానికి రూ.2203, సాధారణ రకం బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183 చొప్పున రైతులకు చెల్లించనున్నట్లు తెలిపారు. ధాన్యం తేమ శాతం 17 కంటే తక్కువ ఉండాలని సూచించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలను పాటించి రాళ్లు, మట్టి పెళ్లలు, చెత్త, తాలు లేకుండా శుభ్రపరిచి కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో భాస్కర్, డీపీఎం రవి, ఏపీఎం లతా మంగేశ్వరి, సీసీలు మారెళ్ళ శ్రీనివాస్, విజయ, రాజకుమారి, మల్లయ్య, కొమురయ్య, ఆపరేటర్ పవన్, భవాని పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 3: మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తహసీల్దార్ జాహెద్ పాషా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం అమ్మే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఐకేపీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన చారి, ఏటీఎం కనకయ్య, సీసీ శారద తదితరులు పాల్గొన్నారు.